క్లుప్తంగా

ఉపమాకలో శోభాయాత్ర



ఉపమాకలో శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి : ఉపమాక గ్రామంలో మంగళవారం ఉదయం సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రపర్వంగా శోభాయాత్ర జరిగింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన కోలాట బృందాలు, తప్పెటగుళ్ల ప్రదర్శనలు, భక్తుల గోవింద నామ స్మరణతో పురవీధుల్లో శోభాయాత్ర సాగింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా మాజీ అధ్యక్షుడు శ్రీహరిరాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు ఆడారి గంగాధర్, లలిత, కట్టా వీరబాబు, విజయ్, టీవీఎస్. సత్యనారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మునగపాక : మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు పర్యటన జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.45 గంటలకు మునగపాక హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ, 11.15 గంటలకు మండల పరిషత్ నిధులతో నిర్మించిన రహదారుల ప్రారంభం, 11.30 గంటలకు సంతబయల వినాయక గుడి నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డు ప్రారంభం, 12 గంటలకు వెంకటాపురంలో ఆర్‌హెచ్‌ఐ కంపెనీ ఆర్థిక సహకారంతో నిర్మించిన రోడ్డు, శ్మశానవాటిక ప్రహరీ ప్రారంభోత్సవాలు ఉంటాయన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

యలమంచిలి : నేడు యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావు మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో పట్టణంలో పలు వార్డుల్లో అభివృద్ధి పనులు, సమస్యలపై సభ్యులు చర్చించనున్నారని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు.

అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

కోటవురట్ల: కైలాసపట్నంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ పూజలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి సింధూర, తమలపాకు పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్‌నాగేశ్వరరావు, సూర్యకుమారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. డీవీ యువసేన అధ్యక్షుడు శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు నానాజీ, సురేష్, డీవీఆర్, వరహాలబాబు పాల్గొన్నారు.

పారదర్శకంగా పింఛన్ల మంజూరు



తంగేడులో పింఛను వెరిఫికేషన్ చేస్తున్న ఏవో చంద్రశేఖర్

కోటవురట్ల: రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లను అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందిస్తోందని మండల పరిషత్ ఏవో చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన పలు గ్రామాలలో కొత్తగా మంజూరైన పింఛన్ల పరిశీలన చేశారు. తంగేడులో నేరుగా లబ్ధిదారులను కలుసుకుని విచారణ చేశారు. అర్హత ఉంటే పింఛన్లు కచ్చితంగా మంజూరవుతున్నాయన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్, వలంటీరు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా దాసు



కోటవురట్ల: ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా సత్యాడ దాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనకాపల్లి జిల్లా ఏపీటీఎఫ్ కార్యవర్గ ఎన్నికలను మంగళవారం నిర్వహించగా కోటవురట్లకు చెందిన సత్యాడ దాసు ఆరవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దాసు ప్రస్తుతం ఎస్.రాయవరం మండల దార్లపూడి జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగిన దాసు మరోసారి ఎన్నిక కావడం పట్ల సహచర ఉపాధ్యాయులు, నర్సీపట్నం జోన్ నాయకులు, కోటవురట్ల మండల సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

గాజుల అలంకరణలో దుర్గామాత

అచ్యుతాపురం: చోడపల్లిలో దుర్గామాత అమ్మవారిని గాజులతో అలంకరించారు.మంగళవారం గురుస్వామి కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టిన గాజుల అలంకరణలోని దుర్గామాతను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

ఉత్సాహంగా ‘ఆడుదాం..ఆంధ్రా’

- అన్ని సచివాలయాల్లో ఆటల పోటీలు
- గొడిచర్ల హైస్కూల్లో క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాబూరావు



దిమిలిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ చిలుకు తదితరులు



గొడిచర్ల జెడ్పీ హైస్కూల్లో వాలీబాల్ సర్వీసు చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



యలమంచిలి రాజీవ్ క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

నక్కపల్లి : ఆడుదాం ఆంధ్ర పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆటల పోటీలు మంగళవారం అన్ని సచివాలయాల్లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గొడిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ ఆటల పోటీలను పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సర్వీసు చేసి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యాన్ని, అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. యువత చదువుతో పాటు ఆట పాటల్లో కూడా రాణించాలని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ‘ఆడుదాం ఆంధ్ర’ పేరుతో ఆటల పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, తదితర పోటీలు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తూ విజేతలకు రూ.10వేల నుంచి రూ.5లక్షల వరకు ప్రైజ్‌మనీ ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లు రమణ, ఎంపీటీసీలు నిట్ల గోవిందు, లొడగల చంద్రరావు, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో కుంచం నరేష్, సింహాచలం దేవస్థానం సభ్యురాలు శేషారత్నం జేసీఎస్ జిల్లా కన్వీనర్ గోవిందు, రామకృష్ణ, జి.నర్సింహమూర్తి, ఈశ్వరరావు పాల్గొన్నారు.

నక్కపల్లిలో...

నక్కపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం ప్రారంభించారు. చదువుతో పని లేకుండా 18 ఏళ్లు నిండిన వారందరికీ ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం జగనన్న కల్పించారన్నారు. పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పద్మ, మండల పరిషత్ ఏవో సీతారామరాజు, కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలను గుర్తించేందుకే...



ఉప్పవరంలో వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న పిన్నమరాజు వాసు

కోటవురట్ల: గ్రామీణ ప్రాంతంలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ‘ఆడుదాం ఆంధ్రా’ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారంమాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ ఉమాదేవి ఆటల పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో 47 రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహించడం సీఎం జగన్‌కు యువత పట్ల ఉన్న ప్రేమాభిమానాలకు తార్కాణం అన్నారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, ఎంఈవో-1 రామారావు, సర్పంచ్ అనిల్‌కుమార్, కో-ఆప్షన్ మెంబర్ షేక్ ఖుదా భాషా, మాజీ సర్పంచ్ నారాయణరావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాంబిల్లి: మండలంలో ఆడుదాం...ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. దిమిలిలో సర్పంచ్ బంగారు చిలుకు, వైస్ ఎంపీపీ కొట్టాపు లక్ష్మి భర్త వడ్డికాసులు, ఉప సర్పంచ్ నగిరెడ్డి మురళీకృష్ణ, ఎంఈవో సూర్యారావు, హెచ్ఎం ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి రాజుబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొద్దపు అప్పన్నదొర, అగ్రహారపు బాబూరావు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. గోకివాడలో సర్పంచ్ నీరుకొండ శారద, ఎంపీటీసీ బొబ్జి, వైఎస్సార్‌సీపీ నాయకులు ద్వారపురెడ్డి గోవిందరావు పోటీలు ప్రారంభించారు. రాంబిల్లిలో ఎంపీపీ శిరీష భర్త శ్రీనుబాబు, పంచదార్లలో ఎంపీడీవో కొండలరావు క్రీడలను ప్రారంభించారు.



క్రీడాకారులకు ఆట వస్తువులు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

అచ్యుతాపురం : మండలంలోని ఉప్పవరం సచివాలయంలో వాలీబాల్ పోటీలను గ్రామ సర్పంచ్ పిన్నమరాజు వాసు ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్ని శ్రీనివాసరావు, శోభన్, చందక శివ, బాబ్జి, చిన్ని సత్తిబాబు, మాలక్ష్మినాయుడు, ఫణీంద్ర పాల్గొన్నారు.

మునగపాక : మండలంలో మునగపాక హైస్కూల్లో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఎంపీపీ మళ్ల జయలక్ష్మి ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి క్రీడారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీలు రాము, గణేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు, మార్కెట్‌కమిటీ మాజీ చైర్‌పర్సన్ కనకలక్ష్మి అప్పారావు, పార్టీ అధికార ప్రతినిధి కాశీబాబు, ఎంఈవో వేణుగోపాలరావు, సచివాలయ కన్వీనర్ సరిసా శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు ఈశ్వరరావు,శివ పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యం

యలమంచిలి రూరల్: రాష్ట్రంలో మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ‘ఆడుదాం ఆంధ్ర’ ఆటల పోటీలను నిర్వహిస్తోందని యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు అన్నారు. మంగళవారం యలమంచిలి రాజీవ్ క్రీడా మైదానంలో, మండలంలోని పులపర్తిలో ఆటల పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాసామగ్రిని ఇప్పటికే పంపించామని, ఆడుదాం ఆంధ్ర క్రీడా దుస్తులను కూడా పంపిణీ చేశామని తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా వ్యాప్తంగా లక్షల్లో యువతీ, యువకులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు సచివాలయ పరిధిలో, వచ్చే నెల 19 నుంచి 23వ తేదీ వరకు మండల స్థాయిలో, వచ్చే నెల 24 నుంచి 30 వరకూ నియోజకవర్గ స్థాయిలో, వచ్చే నెల 31 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 6 నుంచి 10వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఆయన అధికారులు , సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లను కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు అర్రెపు సత్య గుప్తా, బెజవాడ నాగేశ్వర్రావు, ఎంపీపీ బోదెపు గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్యదొర, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, తహసీల్దార్ రాణీ అమ్మాజీ, ఎంపీడీవో అప్పలనాయుడు, ఎంఈవోలు మీనాక్షి, అరుణ్ కుమార్, దూది నర్సింహమూర్తి పాల్గొన్నారు.



మునగపాక హైస్కూల్‌లో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

క్రీడాకారులకు మంచి గుర్తింపు

పాయకరావుపేట : రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలో గల క్రీడాకారులకు ప్రభుత్వం మంచి గుర్తింపు తీసుకురావడం కోసమే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ‘ఆడుదాం - ఆంధ్ర’ కార్యక్రమం నిర్వహిస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. పట్టణంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ పార్వతీ తాతారావు, ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి లచ్చన్న, ఎంపీడీవో సాంబశివరావు, ఈవోఆర్డీ సిహెచ్.చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి జె.చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. ఎంపీడీవో సాంబశివరావు మాట్లాడుతూ మండలంలో గల 25 గ్రామ సచివాలయాల్లోను క్రీడలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ నెల 26 నుంచి జనవరి 6 వరకు జరిగే ఈ క్రీడల్లో క్రికెట్ పోటీల్లో 102 పురుషుల జట్లు, 50 మహిళ జట్లు, బ్యాడ్మింటన్ 110 పురుషుల జట్లు, 56 మహిళ జట్లు, వాలీబాల్ 50 పురుషుల జట్లు, 72 మహిళ జట్లు, కబడ్డీ పోటీలకు 63 పురుషుల జట్లు, 50 మహిళ జట్లు క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లోను మంగళవారం క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయని తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఎస్.రాయవరం : తిమ్మాపురం గ్రామంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను వైస్ ఎంపీపీ బోడిపల్లి అప్పన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందన్నారు. గ్రామాల్లో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ పోటీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. మండల ప్రత్యేకాధికారి మహేష్ మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలు గ్రామ స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి అనంతరం జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. గుడివాడ గ్రామంలో సర్పంచ్‌లు ధూళి శ్రీనుబాబు, కోశెట్టి వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగ అధ్యక్షుడు వెంకటరాజు, ఎస్.రాయవరం సర్పంచ్ భూపతి అప్పారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, వమ్మవరం సర్పంచ్ పాపారావు, ఎంపీటీసీ సూరిబాబు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ ఆడి ఉత్సాహం నింపారు. తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



నక్కపల్లిలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభిస్తున్న కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం, ఎంపీపీ రత్నం



గోకివాడలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో సర్పంచ్ శారద తదితరులు



పాయకరావుపేటలో క్రికెట్ ఆడి ఆటల పోటీలు ప్రారంభించిన చిక్కాల రామారావు



తిమ్మాపురంలో క్రీడలు ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ అప్పన్న



గుడివాడలో క్రీడలు ప్రారంభిస్తున్న సర్పంచ్‌లు శ్రీనుబాబు , వెంకటరమణ, వెంకటరాజు

భక్తిశ్రద్ధలతో మేలుకొలుపులు

అచ్యుతాపురం : మండలంలోని హరిపాలెం-అందలాపల్లిలో మంగళవారం తెల్లవారుజామున మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. యలమంచిలి ఖండ కన్వీనర్ బి.వి రమణ, ధర్మ ప్రచారకుడు కొల్లి అప్పారావు ధనుర్మాస విశిష్టతను వివరించారు. తెలుగు సంస్కృతిలో ధనుర్మాసం ఒక భాగమని వారు తెలిపారు. గ్రామంలో భజనలు చేస్తూ తెల్లవారుజామున మేలుకొలుపులు జరిపారు. కార్యక్రమాల్లో భీశెట్టి వెంకునాయుడు, రమణ, రామారావు, నాగేశ్వరరావు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



హరిపాలెం-అందలాపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో మేలుకొలుపులు నిర్వహిస్తున్న దృశ్యం

వంగవీటి రంగాకు ఘన నివాళి

నక్కపల్లి : దివంగత కాపునేత వంగవీటి మోహన్ రంగాను మంగళవారం నక్కపల్లిలో ఆయన అభిమానులు నిర్వహించారు. కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, కాపునేతలు మీగడ సత్తిబాబు, కోసూరు శ్రీను,అల్లాడ కొండ, జి నానాజీ, తదితరులు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు పాడుపడి వారి సంక్షేమం కోసం ఆందోళన చేస్తున్న రంగాను కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు, ఆయన వ్యతిరేకులు పొట్టనపెట్టుకున్నారన్నారు. రంగా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, మేడేటి శంకర్ పాల్గొన్నారు.

పాయకరావుపేట : కాపు నాయకుడు దివంగత వంగవీటి మోహన్ రంగా వర్ధంతి కార్యక్రమం పట్టణంలో నిర్వహించారు. కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ఆధర్యంలో జీవిఆర్ నగర్ వద్ద గల రంగా విగ్రహం వద్ద బీజేపీ నాయకులు తోట నగేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఘనంగా నివాళులర్పించారు. పాండురంగ దేవస్థానం మాజీ చైర్మన్ యాళ్ళ వరహాలు, పద్మావతి, వెంకటరమణ, వేముల రమణ పాల్గొన్నారు.



రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

కోటవురట్ల: వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతిని మండలంలో మంగళవారం నిర్వహించారు. మండల కేంద్రంలో రంగా రాధా మిత్రమండలి ఆధ్వర్యంలో మోహనరంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రంగా రాధా మిత్రమండలి మండల అధ్యక్షుడు గొర్లి రాఘవులు మాట్లాడుతూ కుల మతాలకు తావివ్వకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి మోహనరంగా అన్నారు. జవ్వాది బద్రి, యువకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



బీమా సాయం అందజేస్తున్న అచ్చియ్యనాయుడు

మునగపాక : వైఎస్సార్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు కోరారు. మునగపాక దళితవాడకు చెందిన యలకా రామారావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. దీంతో రామారావు కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల సాయంలో భాగంగా మంగళవారం తొలి విడతగా రూ.పదివేల సాయం అందజేశారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీటీసీలు రాము, గణేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు,వైఎస్సార్‌సీపీ నేత అప్పారావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



సుకుమారవర్మను కలిసిన వెంకటరావు

రాంబిల్లి: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ అన్నారు. రాంబిల్లి మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు దూళి వెంకటరావు(వెంకీ) మంగళవారం సుకుమారవర్మను మర్యాదపూర్వకంగా కలిసారు. తనను యవజన అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎర్రవరంలో పాస్ పుస్తకాల పంపిణీ

అచ్యుతాపురం: మండలంలోని ఎర్రవరం గ్రామంలో మంగళవారం రైతులకు పట్టాదారు పుస్తకాలు అందజేశారు. గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మీరాము చేతుల మీదుగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూ రక్ష పథకం కింద పాసు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కనకారావు, వీఆర్‌వో జగన్, వైస్ సర్పంచ్ రవి ప్రసాద్, గంగిరెడ్డి అప్పారావు, ఎం.అప్పారావు పాల్గొన్నారు.

గజవాహనంపై స్వామివారి తిరువీధి సేవ



గజవాహనంపై స్వామివారిని తిరువీధి సేవలకు తీసుకెళ్తున్న దృశ్యం

నక్కపల్లి : ధనుర్మాస ఉత్సవాల్లో బాగంగా మంగళవారం ఉపమాక వేంకటేశ్వరస్వామికి గజవాహనంపై తిరువీధి సేవలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూల విరాట్‌కు అభిషేకం నిర్వహించారు. కొండదిగువ ఉత్సవ మూర్తులకు, క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామివారికి, ఆండాళ్లమ్మవారికి ఉపాలయాల్లోను నిత్యార్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు తిరుప్పావై పదకొండో పాశురం విన్నపం చేశారు.

మహిళా సంక్షేమానికి జగన్ ప్రాధాన్యం

కోటవురట్ల : మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు అన్నారు. పాములవాకలో డ్వాక్రా సంఘ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా నిధులు నాలుగో విడత జనవరి పదో తేదీన జమ కానున్నాయని, ప్రతి ఒక్కరూ తమ అకౌంట్లకు కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

పేదలకు ఆరోగ్య భరోసా

యలమంచిలి : పేద కుటుంబాలకు ఆరోగ్య భరోసాను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్పిస్తుందని ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు అన్నారు. మంగళవారం యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో ఆయన డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మతో కలసి నూతన ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంచడం పేద ప్రజలకు వరంలా మారిందన్నారు. కృష్ణాపురం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఎంపీపీ గోవింద్‌తో కలసి పలువురికి ఆరోగ్య శ్రీకార్డులను అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నాగేశ్వరావు,అర్రెపు గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రయ్యదొర, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, తహసీల్దారు రాణీ అమ్మాజీ పాల్గొన్నారు.

రాంబిల్లి: ఆరోగ్యశ్రీ పథకం పరిమితి పెంచడం పేదలకు వరమని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు)అన్నారు. కృష్ణంపాలెంలో మంగళవారం ఆయన లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. ఇకపై ఆరోగ్యశ్రీ పథకంలో రూ.25 లక్షలు విలువైన వైద్య సేవలు ఉచితంగా అందుతాయన్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ జెడ్పీటీసీ ధూళి నాగరాజు, శ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్ పాల్గొన్నారు.



యలమంచిలిలో ఆరోగ్య శ్రీ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

లేగదూడల ప్రదర్శనకు విశేష స్పందన

మునగపాక : మునగపాక రాహుల్ గాంధీ కళ్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన లేగదూడల ప్రదర్శనకు రైతుల నుంచి విశేష స్పందన కనిపించింది. జాతీయ పశు కృత్రిమ గర్భధారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశుగణాభివృద్ధి ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను మునగపాక సర్పంచ్ దిమ్మల అప్పారావు ప్రారంభించారు. పశు సంవర్ధక శాఖ డీడీ ఎన్.కరుణాకరరావు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి బి.ప్రసాదరావు, ఎగ్జిక్యూటివ్ అధికారి రామ్మోహనరావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ రైతులు మంచి పాలసార కలిగిన పశువులను కొనుగోలు చేసుకోవాలన్నారు. డీడీ కరుణాకరరావు మాట్లాడుతూ మేలుజాతి పశువులను పెంచడం ద్వారా రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందన్నారు. లేగదూడల పెంపకం విషయంలో అధికారుల సూచనలు పాటించాలన్నారు.